01ATP22F_01ATP22F.qxd 22-03-2026 PM 10:36 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 23 మార్చి 2026 పేజీలు : 04

# ఏప్రిల్ 2తో సర్పంచుల పదవీకాలం ముగింపు

## - జూన్ తర్వాతే పంచాయతీ ఎన్నికలకు అవకాశాలు
## - అప్పటివరకు ప్రత్యేక అధికారుల చేతిలో గ్రామ పాలన



పల్లెల్లో ప్రత్యేక పాలనకు సన్నాహాలు

**రొళ్ల మార్చి 22 (ప్రభాతవార్త):** గ్రామ పంచాయతీల్లో త్వరలో ప్రత్యేకాధికారుల పాలన అమలుకానుంది. ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగి యనుండగా, నిబంధనల ప్రకారం ఆలోపే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే బీసీ రిజ ర్వేషన్ల ఖరారు, డెడికేటెడ్ కమిషన్ నివేదిక వంటి సాంకేతిక, న్యాయ పరమైన అంశాల కారణంగా పంచాయతీ ఎన్నికలు అలస్యమయ్యే అవకాశాలు కనిపి స్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు జరిగే వరకు గ్రామ పంచాయతీల పరిపాలనను ప్రత్యేకా ధికారులకు అప్పగించేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. దీంతో ఆశావాహులు మూగబోతున్నారు. మడకశిర నియో జకవర్గాల్లోనీ ఐదు మండలాల లో ఎంపీడీఓలు, ఈఓఆర్ డీలు,తహ శీల్దార్లు, ఇతర మండలస్థాయి అధికారులను ప్రత్యే కాధికారులుగా నియమించే అవకాశం ఉంది. ప్రత్యే కాధికారుల జాబితాపై కసరత్తు గ్రామ పంచాయ తీలకు ప్రత్యేకాధికారులుగా నియ మించేందుకు అధికారులు ఇప్పటికే జాబితా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తహసీల్దార్లు, మండల పరిషత్ అధికారులు, పంచాయతీరాజ్ సహాయ ఇంజినీర్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు,మండల విద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, పశువైద్యాధికారులు,ఆరోగ్య శాఖ సూపర్వైజర్లు. గెజిటెడ్ హెడ్మాస్టర్లు, డిప్యూటీ తహసీల్దార్ల పేర్లను పరిశీలిస్తున్నారు. ప్రత్యేకాధికారులుగా గెజిటెడ్ అధి కారులనే నియమించాలని ప్రభు త్వం స్పష్టం చేయడంతో టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్ల పేర్లను జాబితా నుంచి తొలగించినట్లు సమాచారం.ఇది నిజమేనా..? పంచాయితీ ఎన్నికల నిర్వహణ క్రమంపై పార్టీల్లో ఆసక్తికర చర్చసాగుతోంది. సాధారణ ంగా పార్టీ గుర్తులు లేకుండా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామాల్లో వర్గ పోరుకు దారి తీసే అవ కాశం ఉందని పలువురు నాయకులు భావి స్తున్నారు. ఈ ప్రభావం తర్వాత జరిగే మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎంపీటీ సీ, జెడ్పీ టీసీ ఎన్నికలపై పడే ప్రమాదం ఉందని నాయకులు అంటున్నారు.

అందుకే ముందుగా పార్టీ గుర్తులతో జరిగే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తే కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేసి ఎక్కువ స్థానాలు గెలుచుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో ముందుగా పరిషత్ ఎన్నికలు నిర్వహించి,అనంతరం సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడం శ్రేయస్కరమని భావిస్తున్నట్లు సమాచారం. అయితే అధికారుల కొరత ఏర్ప డితే చిన్న పంచాయతీల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల పరిషత్ సూపరి ంటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, వ్యవ సాయ విస్తరణాధికారులు, హెడ్మా స్టర్లు, స్కూల్ అసిస్టెంట్లను కూడా ప్రత్యేకాధి కారులుగా నియ మించే అవకా శముంది. మండల కేంద్రాలకు జిల్లా స్థాయి అధికారులను, ప్రధాన గ్రామ పంచాయతీ లకు తహసీల్దార్లను, పెద్ద జనాభా గల పంచాయతీ లకు ఎంపీడీఓలను ప్రత్యేకాధికారులుగా నియమిం చే ప్రతిపాదనలు ఉన్నాయి. అవసరమైతే ఒక అధి కారికి రెండు లేదా మూడు పంచాయతీల బాధ్య తలు అప్పగించే అవకాశముందని తెలుస్తోంది.

# గుర్తుకొస్తున్నాయి...
# ఆనాటి మధుర జ్ఞాపకాలు....!!

- 50ఏళ్లకు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక - ఆర్ట్స్ కళాశాలలో ఆనంద హేల
- ఆచార్యులతో ఒకే వేదికపై ఓల్డ్ స్టూడెంట్స్ - సమ్మేళనంలో చీఫ్ గెస్ట్‌గా రఘువీరా




50 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వపు విద్యార్థులు , అపూర్వ సమ్మేళనంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

**అనంతపురం క్రైమ్ మార్చి 22 ప్రభాతవార్త**

ఎప్పుడో 50 ఏళ్ల కిందట కలిసి చదువుకు న్నాం.. ఎంతో క్రమశిక్షణతో కూడిన ఆనాటి విద్య తమకు నేడు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేసింది. గొప్ప మేధావులుగా తమరు తీర్చిదిద్దిన ఆచార్యులకు, ఆర్ట్స్ కళాశాలకు ఎంతో రుణపడి ఉన్నాం.. అంతేకాకుండా అలనాటి మధుర జ్ఞాపకాలను మరోసారి నెమరు వేసుకునే అవకాశం దక్కింది. అందులోనూ తమకు విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో ఉన్నత స్థాయికి చేర్చిన ఆచార్యులకు పాదాభివందనాలు చేద్దాం అంటూ పూర్వపు విద్యార్థులు రోజంతా ఉల్లాసం గా, ఉత్సాహంగా గడిపిన మధుర క్షణాలను మరిచిపోలేకపోతున్నారు. అలాగే ఇదే కళాశాలలో చదివి రాజకీయ రంగంలో దేశవ్యాప్తంగా ఎంతో కీర్తి ప్రతిష్టలను దక్కించుకున్న మాజీ మంత్రి, ప్రస్తుత సిసి సభ్యులు రఘువీరారెడ్డి ఈ సమ్మేళన కార్యక్రమానికి హాజరుకావడంతో ఈ కార్యక్రమం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. వివరాల్లోకి వెళితే.. నగర నడిబొడ్డున సుమారు 110 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఆర్ట్స్ కళాశాల ఈ అపూర్వ సమ్మేళన కార్యక్రమానికి వేదికయింది. ఆదివారం స్వాతంత్రంనకు ముప్పై సంవత్సరాలకు (191617) ముందే స్థాపించిన అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలగా పేరు పొంది న గవర్నమెంట్ కాలేజీ ఎంతోమంది గొప్పమేధా వులు చదివారు. ఇందులో భాగంగానే ఈ కాలేజీ పూర్వ విద్యార్థులు 197578 బ్యాచ్ లో బీకామ్ చదివిన 50 మంది విద్యార్థులు, వారికి పాఠా లు నేర్పిన నలుగురు ఆచార్యులు ఒకే చోట కలుసుకోవడం వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కాలేజీ ప్రాంగణంలోని కామర్స్ డిపార్ట్మెంట్‌లో వున్న ఆడిటోరియంనందు నిర్వ హించారు.

ఈ అపూర్వకలయిక 50 సంవత్స రాల అనంతరం ఇంతమంది విద్యార్థులు వారి గురువులు కలవటం ఆర్ట్స్ కాలేజీ చరిత్రలో ఒక నూతన అధ్యాయనికి తెర తీశారు. గురువులు ఆ బ్యాచ్‌కు సంబందించిన విద్యార్థులు అదే డిపార్ట్మెంట్ లో పనిచేసిన వారు కూడా ఉండటం ఒక విశేషమయితే ఆ బ్యాచ్‌లో చదివిన అనేక పూర్వ విద్యార్థులు వివిద రకాల అత్యున్నత పదవులు అలంకరించడం ఇంకొక విశేషం. వీరిలో ఎక్కువ మంది ఎన్నో రకాల విద్యాలయాలలో వివిద ఉపాధ్యాయ పదవులు నిర్వహించడం తో పాటు అదే బ్యాచ్ కి చెందిన ఇదే డిపార్ట్మెంట్ లో పీహెచ్డీ చేసిన డాక్టర్ బి. రామాంజనేయులు భారతీయ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్ ) నుండి పదవీ విరమణ తరువాత ప్రజాసేవలో పాల్గొంటు 2024 లో ఆంధ్రప్రదేశ్ శాసన సభకు గుంటూ రు జిల్లాలోని పత్తిపాడు శాసనసభ నియోజక వర్గం నుంచి శాసన సభ్యులుగా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయం. అప్పటి విద్యార్థితో పాటు చంద్రశేఖర్ ఐజీ (జైల్స్) పనిచెయ్యటం గమనా ర్హం. ముఖ్య అతిథిగా ఇదే కాలేజీలో చదివిన అనంతవాసులందరికి చిరపరిచయడయిన నీలకం ఠాపురం రఘువీరారెడ్డి పాల్గొనటం విశేషం. ప్రస్తుత ప్రిన్సిపాల్ డా.పద్మశ్రీ కామర్స్ డిపార్ట్మెంట్ హెడ్ వెంకటేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్ట్స్ కాలేజీ కామర్స్ డిపార్ట్మెంట్ కు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన వెంకట రావు, డా. ఆంజనేయ రెడ్డి, కేశవ రెడ్డి, ఇంగ్లీష్ లెక్చరర్ జు. వెంకట రెడ్డి ఈనాటి కలయికలో పలుపంచుకొని పూర్వ విద్యార్థుల ఆప్యాయతను వారి గురుభక్తిని చాటుకున్నారు. అలాగే ఇన్ని అన్ని కాదు దరదాపు 50సంవత్సరాల తరువాత కలుసుకు న్నందుకు వారి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఎంతో ఆనదపడ్డారు. 110 సంవత్సరాల చరిత్ర కలిగి ఎంతో ప్రాముఖ్యత చెందిన ఇలాంటి కాలేజీ లో చదివినందుకు ఎంతో గర్వాంగా ఉదన్నారు.

### కళాశాల రుణం తీర్చుకుంటా:

రఘువీరారెడ్డి క్రమశిక్షణతో కూడిన విద్య అందించడమే కాకుండా నేడు తన ఉన్నత స్థితికి సహకరించిన కళాశాల రుణాన్ని తీర్చుకుంటానని సిఐసి సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి అన్నారు. ఈ కాలేజీలో ప్రస్తుతమున్న కొన్ని సమస్యలు పరిష్కరించే దిశగా ఈ కాలేజీ పూర్వ విద్యార్తిగా తనవంతు కృషి చేస్తానన్నారు. అవసరం అనుకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లి ఈ కాలేజీకి కావలసిన వసతులను, అవసరాలను తీర్చే దిశగా ప్రయత్నిస్తానని చెప్పారు. ఎన్నోరకాల డిపార్టుమెట్స్ వివిధ రకాల పదవులలో వున్న వీరందరితో పాటు ఏమాత్రం కనుచూపు లేకున్నా ఇక్కడే చదివిన శివన్న ఉరవకొండ నుంచి వచ్చి ఇందులో పాల్గొన్నందుకు జీవితాంతం గుర్తుపెట్టుకో గలనని సంతోషం వ్యక్తపరిచారు.

# కడసారి చూపు కోసం కదలి వచ్చిన తెలుగుదేశం నేతలు

## పార్టీ ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, నిమ్మల కిష్టప్ప, బి.కే పార్థసారథి, ప్రభాకర్ చౌదరి, స్వరూప నివాళులు



కడసారి చూపు కోసం వచ్చిన నేతలు నివాళులు అర్పిస్తున్న దృశ్యాలు




**కళ్యాణదుర్గం, మార్చి 22 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి నాలుగు దశాబ్దాలపాటు అంకితభావంతో సేవలందించిన కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మరణవార్త తెలుసుకున్న టిడిపి రాష్ట్ర, జిల్లా నాయకులు కడసారి చూపు కోసం ఆదివారం ఎర్రంపల్లి గ్రామానికి తరలివచ్చారు. పార్టీ జెండా నీడలో రాజకీయ జీవితం గడిపిన సీనియర్ నేతకు ఘనంగా నివాళులు అర్పిస్తూ భౌతిక కాయంపై పూలమాలలు వేసి చివరి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, నిమ్మల కిష్టప్ప, పీకే పార్థసారథి, ప్రభాకర్ చౌదరి, స్వరూప మాట్లాడుతూ హనుమంతరాయ చౌదరి తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసేవను ధ్యేయంగా తీసుకున్న అరుదైన నాయకుడని కొనియాడారు. గ్రామ స్థాయి రాజకీయాల నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర రైతు నాయకుడు, మార్క్‌ఫెడ్ చైర్మన్ వరకు ఎదగడం ఆయన కృషి, నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే రాజకీయాల అసలు లక్ష్యమని నమ్మిన నాయకుడిగా హనుమంతరాయ చౌదరి గుర్తింపు పొందారని తెలిపారు. కరువు కాటకాలకు గురైన అనంతపురం జిల్లా రైతుల సమస్యలను దేశస్థాయిలో ప్రస్తావించేం దుకు భారత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కళ్యాణదుర్గం ప్రాంతానికి ఆహ్వానించి ప్రత్యేక సమావేశం నిర్వహించడం ఆయన దూరదృష్టికి ఉదాహరణగా నిలిచిందన్నారు. ఎడారి జిల్లాగా పేరున్న అనంతపురంలో రైతుల దుస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాగునీటి అవసరాన్ని బలంగా వినిపించిన రైతు నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కళ్యాణదుర్గం ప్రాంతానికి కృష్ణ జలాలు మళ్లించే పథకానికి భూమిపూజ జరిపించడం ప్రాంత అభివృద్ధిపై ఆయనకున్న నిబద్ధతను చాటిందన్నారు. అజాత శత్రువుగా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ ప్రజల మనసుల్లో పెద్దాయనగా నిలిచారని నేతలు భావోద్వేగంగా స్మరించుకున్నారు. ఎవరు ఏ సమస్యతో వచ్చిన తనవంతు సహాయం చేయాలనే సేవాభావం ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలిచిందన్నారు. హనుమంతరాయ చౌదరి మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపడం ఆయనకు పార్టీలో ఉన్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రయాణం ముగిసినా ఆయన సేవలు, ఆశయాలు కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, రైతు సంక్షేమం, ప్రాంతీయ పురోగతికి జీవితాంతం కృషి చేసిన నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

# నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత, ఎంపీ బీకే పార్థసారథి


విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీత, ఎంపీ బి.కె. పార్థసారథి

**కనగానపల్లి మార్చి 22 ప్రభాతవార్త** మండలంలోని ముత్తవకుంట్ల లో ఆదివారం గ్రామంలో నూతనంగా నిర్మించిన 3.30 కోట్లతో 33/11 కె.వి సబ్ స్టేషన్ ను 80 లక్షలు రూ"వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి చేతుల మీదుగా ప్రారంభించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ గత 20నెలల్లో అభివృద్ధి చేయడంలో ఎక్కడా వెనుకడుగు వేయలేదని వారు అన్నారు.నూతన సబ్ స్టేషన్ నిర్మాణం తో ముత్తవకుంట్ల తల్లిమడుల, నెమలివరం బాలేపాల్యం గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్య తీరిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేరూరు ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకు 100కోట్లు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ డీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ సంపత్ కుమార్, ట్రాన్స్ కో ఆపరేషన్ ఈ ఈ శివరాములు, ట్రాన్స్ కో కన్స్ట్రక్షన్ ఈ ఈ శ్రీధర్ రెడ్డి, చెన్నేకొత్తపల్లి ట్రాన్స్‌కో ఏడి లక్ష్మీనారాయణ ,మండల ట్రాన్స్ కో ఏఈ కొండారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పోతులయ్య, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జోడులింగాల సంగమేశ్వర స్వామి దేవాలయం రోడ్డుకు 70 లక్షల మంజూరు



రోడ్డుకు భూమి పూజ చేస్తున్న టిడిపి నాయకులు

**కూడేరు, మార్చి 22 ప్రభాత వార్త** మండలకేంద్రంలోని శ్రీ జోడిలింగాల సంగమే శ్వరస్వామి దేవాలయమునకు వెళ్లే రోడ్డు చాలా అధ్వానంగా ఉండడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో ఈ విషయం మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి తీసుకెళ్లగా వెంటనే మంత్రి పయ్యావులకేశవ్ 22 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి డెబ్బై లక్షలు నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కలగళ్ల రోడ్డు నుండి శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. సీసీ రోడ్డు మంజూరు కావడంతో కూడేరు గ్రామ ప్రజలు దేవాలయంనకు వెళ్లే భక్తులకు ప్రయాణికులకు రైతులకు వాహనదారులకు ఎంతో ఉపయోగకర మైన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ విషయమని, ఈసందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్‌కు, పయ్యావుల శ్రీనివాసులకు, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు గ్రామ తెలుగుదేశం పార్టీ కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ, సీనియర్ నాయకులు బాట వెంకటేష్, కొత్తపల్లి బొమ్మయ్య, నారాయణస్వామి,సింగల్ విండో చైర్మన్ జయప్రకాశ్ గౌడ్, అంకే ఎర్రిస్వామి, గొల్ల వెంకటేష్, కుమ్మర సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బొమ్మినేని శ్రీధర్ నాయుడు, ఎద్దుల సుధాకర్ నాయుడు, మద్దినేని శ్రీనివాస్ నాయుడు రాయమ్మ గారి వెంకటేష్, కుక్కపల్లి శంకర్, రోగన్నగారి నాగరాజు, ముని, ముట్టల అక్కులప్ప, సీనా, బొమ్మగుంట రమేష్, వాటర్ శివ, సర్పంచ్ భర్త చిన్న ఈశ్వరయ్య, జనసేన రాము, మన్నల రామాంజినేయులు, డీలర్ శివ నాయక్ తదితరులు సీసీ రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడమే లక్ష్యం

## - డి.ఎస్.పి శివనారాయణస్వామి




**కదిరి, మార్చి 22 ప్రభాతవార్త** డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడమే లక్ష్యమని కదిరి డీఎస్పీ శివ నారాయణస్వామి పేర్కొన్నారు. ఆదివారం ఈగల్ ఐజి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా కదిరి పట్టణంలో డీఎస్పీ శివ నారాయణ స్వామి, సిబ్బంది ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, అనుమానం ఉన్న ప్రాంతాల్లో, అద్దె ఇల్లు నివాసాలు, లాడ్జిల్లో, రౌడీ షీటర్లు ఇతర అనుమానస్పద ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శివ నారాయణస్వామి మాట్లాడుతూ.. కదిరి సబ్ డివిజన్ వ్యాప్తంగా మాదకద్రవ్యాలు పూర్తిగా అరికట్టే విధంగా ఆపరేషన్ వజ్ర ప్రహార్‌లో భాగంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ప్రజా సహకారంతో డ్రగ్స్ రైతు సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తామన్నారు. తనిఖీల్లో సిఐలు డివి నారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

← రైల్వే స్టేషన్లు తనిఖీలు నిర్వహిస్తున్న డి.ఎస్.పి సిబ్బంది

యుద్ధ ప్రాతిపదికన హెచ్ఎల్‌సీ ఆధునికీకరణ చేపట్టాలి
నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్
4 లో.....

02ATP27_02ATP27.qxd 22-03-2026 PM 10:37 Page 1



## ఆర్ఎస్ఎస్‌తో క్రమశిక్షణ, దేశభక్తి



సదస్సుకు భారీగా హాజరైన ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు



పురవీధుల్లో రూట్ మార్చ్ దృశ్యం

హిందూపురం మార్చి 22 ప్రభాతవార్త

పెడదోవ పడుతున్న యువతలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చేస్తున్న కృషి గణనీయమని వక్తలు కొనియాడారు. ఉగాది మరియు సంఘ స్థాపన జరిగి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి హిందూపురం పురవీధుల గుండా పథ సంచలన్ కార్యక్రమం జరిగింది. సంచలన్ తరువాత ఉగాది ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథి గా డా. దివాకర్ పాల్గొన్నారు. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండే దేశం భారతదేశం అని, అయితే ఈ రోజు యువత అనేక రకాలుగా చెడిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ రోజు కేవలం ఆర్ ఎస్ ఎస్ లాంటి సంస్థలు యువతకు చక్కటి క్రమశిక్షణ, దేశభక్తి నేర్పుతున్నాయని చెప్పారు. ప్రధాన వక్తగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ వాసు హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ స్థాపించిన డాక్టర్ హెడ్గేవార్ చిన్నప్పటి నుండి దేశభక్తులు. వారు చిన్నప్పటి నుండి దేశ చరిత్రను అధ్యయనం చేశారు. హిందూ సంఘటనే ఈ దేశంలోని అన్ని సమస్యలకూ పరిష్కారం అని వారు తెలియజేశారు. సమాజంలోని అన్ని వర్గాల వారిలో పంచ పరివర్తన జీవన విధానంగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నగర సంఘ చాలక్ లు రామాంజనేయులు, వై టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్ క్యాంపు ప్రారంభం..

కొత్తచెరువు మార్చి 22 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపు ఆదివారం కొత్తచెరువు శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ప్రారంభం అయిందని డిఐఈ ఓ చెన్నకేశవప్రసాద్ తెలిపారు తొలి రోజు తెలుగు,హిందీ, ఇంగ్లీషు, హిస్టరీ, ఎకనామిక్స్ మరియు మ్యాథమాటిక్స్ సబ్జెక్టు ల వాల్యుయేషన్ ప్రారంభం అయినవి.మొత్తం క్యాంపు నకు 1,09,715 పేపర్లు వచ్చినవి. 169 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్స్,33 మంది చీఫ్ ఎగ్జామినర్స్,5 మంది అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్స్ తో క్యాంపు ప్రారంభం అయినది. ఇంగ్లీషు సబ్జెక్ట్ నందు ఎక్కువ పేపర్లు వచ్చినవి కావున బోర్డు ఆర్డర్ వచ్చిన అన్ని కళాశాలల ఇంగ్లీషు అధ్యాపకులు తప్పనిసరిగా హాజరు కావాలి అని తెలియజేయడమైనది.హాజరు కాని అధ్యాపకులపై కఠిన చర్యలు ఉంటాయనీ ఆయన తెలిపారు.

## వైభవంగా లంకా దహనం కార్యక్రమం

డి.హిరేహాళ్ మార్చి 22 ప్రభాతవార్త



ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో లంకాదహన కార్యక్రమ దృశ్యం

ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగ లంకా దహనం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆదివారం డి. హిరేహాళ్ మండలం లో ప్రసిద్ధి మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా భక్తులు స్వామివారి లంకా దహనం కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి రథోత్సవం అనంతరం లంకా దహనం కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. లంకా దహనం కార్యక్రమంలో భాగంగా వేకువ జామునే ప్రధాన అర్చకులు రామాంజనేయులు, పావన్ కుమార్‌లు స్వామి వారికి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారికి గండదీపములు మోసి మొక్కులు తీసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈవో నరసింహారెడ్డి, ఎంపీటీసీ గంగాధర, స్వామి వారి భక్తమండలి మధ్యాహ్నం భక్తులక అన్న సంతర్పణ గావించారు. అనంతరం భక్తాదులచే పానక వినియోగం, వసంతోత్సవం కార్యక్రమం నిర్వహించి స్వామివారి లంకా దహనం చేపట్టారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా స్వామివారికి మహా మంగళ హారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. కార్యక్రమం ముగింపులో భాగంగా మురడి తలారి ఆనంద్ బృందంచే శ్రీరామ చెక్కభజన ప్రదర్శన సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు. ఈ లంకా దహన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్.ఐ.గురుప్రసాద్ రెడ్డి తమ సిబ్బందిచే బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారాలు

గుంతకల్లు, మార్చి 22 ప్రభాతవార్త



మృతదేహాన్ని వాహనంలో తీసుకెళుతున్న దృశ్యం

ఆ నలుగురు సేవాసమితి ఆధ్వ ర్యంలో ఓ అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. గత నాలుగురోజుల క్రితం గుర్తుతెలి యని వృద్ధుడు స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు సమితి సభ్యులకు సమాచారం ఇవ్వగా ఆదివారం ఉదయం వారు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్, సభ్యులు రవీంద్ర, పురుషోత్తం, లింగేశ్వర్, భాగ్యరాజు, స్నేహ, అంజలి, వంశీ, కానిస్టేబుల్ వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో జనసేన కార్యకర్త మృతి..



రమేష్ ఫైల్ ఫోటో

కొత్తచెరువు మార్చి 22 ప్రభాతవార్త

కొత్తచెరువు మండల కేంద్రం కు చెందిన సీనియర్ జనసేన కార్యకర్త సాండ్రా రమేష్ (50) శనివారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మృతి చెందారు ఆదివారం ఆయన మృతదేహానికి పలువురు జనసేన తెదేపా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఒక సీనియర్ నాయకులు ను పార్టీ కోల్పోవడం చాలా బాధాకరమన్నారు రమేష్ మృతి పట్ల ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి జనసేన పార్టీ సమన్వయ కర్త పత్తి చంద్రశేఖర్ తదితరులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు మృతుడు రమేష్ కి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు మృతుడు రమేష్ కు భార్య ఒక కుమారుడు ఒక కుమార్తె కలరు పలువురు జనసేన నాయకులు రమేష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## బీజేపీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్



మాట్లాడుతున్న కొనకొండ్ల రాజేష్

గుంతకల్లు, మార్చి 22 ప్రభాతవార్త

ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమాన్ని పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేష్ మాట్లాడుతూ కిసాన్ సమ్మనిధి కింద రైతులకు సేంద్రీయ వ్యవసాయ పరికరాలు, ఉద్యాన పంటలు, రైల్వే లైన్లు, హైస్పీడ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, మహిళల కోసం సంక్షేమ పథకాలు, ప్రధానంగా ఆపరేషన్ సింధూర్, ఆర్టికల్ 370 తదితర అనేక విజయాలు మోదీ నాయకత్వంలో దిగ్విజయంగా జరిగాయన్నారు. ప్రతి కార్యకర్త బీజేపీ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వర్‌ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్, నాయకులు కవితాశర్మ, పురంధర్, కృష్ణమూర్తి, విజయలక్ష్మి, గుర్రం సూర్యనారాయణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో పాత లేపాక్షి

### -వెలగని వీధిదీపాలు -భయాందోళనలో ప్రజలు



అంధకారంలో పాత లేపాక్షి రోడ్డు



లేపాక్షి ప్రధాన రహదారిలో ఓవైపు వెలగని వీధి దీపాలు

లేపాక్షి, మార్చి 22 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో పాత లేపాక్షి రోడ్డు ప్రాంతం వీధిదీపాలు వెలగక అంధకారం నెలకొంది. వీధి దీపాలు వెలగకపోవడానికి కార్యదర్శి పర్యవేక్షణ లోపం ప్రధాన కారణమని స్థానికులు విమర్శిస్తున్నారు. సాయంత్రం 6 గంటలకు వెలగాల్సిన వీధిదీపాలు ఇంతవరకు సంబంధిత కార్మికులు ఆన్ చేసిన పాపాన పోలేదని ఇంటి నుండి బయటకు రావాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. అదేవిధంగా లేపాక్షి ప్రధాన రహదారిలో ఓవైపు విద్యుత్ దీపాలు వెలగడం లేదు. మరోవైపు రెండు మూడు చోట్ల విద్యుత్ దీపాలు మినుకు మినుకు మంటున్న ఈ విషయంపై పలువురు పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేయగా అతను స్పందించడం లేదన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లేపాక్షిలో వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## లేపాక్షి ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కుమార్‌కు సన్మానం

లేపాక్షి, మార్చి 22 ప్రభాతవార్త



అర్చకులు శ్రీనివాస్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్ర స్వామి ఆలయ అర్చకులు ఎం.వి. శ్రీనివాస్ కుమార్‌ను ఆదివారం ఆలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. శ్రీవరాభవనామ సంవత్సర ఉగాది పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ఈఓ ఎం.హెచ్.నరసింహ మూర్తి, కేంద్ర ప్రభుత్వ శాఖ సహాయకులు రాము, టూరిజం గైడ్లు విరూపన్న కలిసి ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆలయ గౌరవాన్ని పెంచేలా పురస్కారం అందుకోవడం అభినందనీయమని ఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ సహాయకులు మల్లికార్జున, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తి ఆర్ఎస్‌లో క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 22 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎస్‌లో ఉన్న రైల్వే ఇనిస్టిట్యూట్ క్రీడామైదానంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. టోర్నమెంటును స్థానిక రైల్వే షెడ్ సీనియర్ డిఎంఇ రమేష్ ప్రారంభించారు. తొలి మ్యాచ్ పామిడి, తాడిపత్రి నడుమ పోటీ నిర్వహించారు. ఈ పోటీలు ఈనెల 29 వరకు కొనసాగనున్నాయి. విజేతలకు నగదు బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, రైల్వే ఇనిస్టిట్యూట్ కార్యదర్శి రసూల్, నిర్వాహకులు రమేష్, రాజా, మహేశ్వర్, జోషి, రాఘవేంద్ర, చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

# యు ట్యూబ్‌లో దూసుకుపోతున్న ‘సొట్టా బుగ్గల పిల్లో’ ఫోక్ సాంగ్

- అనంతపురంలో అట్టహాసంగా జరిగిన సాంగ్ లాంచ్ కార్యక్రమం - తెలంగాణకే పరిమితమైన ఫోక్ సాంగ్స్ అనంత నుంచి కూడా..

- పల్లెటూరి నేపథ్యంలో అందంగా జరిగిన ఫోక్ సాంగ్ చిత్రీకరణ - పాటను రచించి కొడుకు హీరోగా నిర్మించిన గ్రీన్ ల్యాండ్ సుధాకర్





ఫోక్ సాంగ్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్మెన్ బల్లా పల్లవి, బల్లా పల్లవిను సన్మానిస్తున్న పాట రచయిత, ప్రొడ్యూసర్ సుధాకర్ కుటుంబం

ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త

ఉరవకొండకు చెందిన గ్రీన్ ల్యాండ్ సుధాకర్ రచించి తన కొడుకును హీరోగా ఏఎస్ఆర్ షార్ట్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించిన ‘సొట్టా బుగ్గల పిల్లో’ తొలి ఫోక్‌సాంగ్ యుట్యూబ్‌లో దూసుకుపోతోంది. పాట విడుదలచేసి ఒకరోజుకూడా గడవకముందే నాలుగువేల మందికిపైగా పాట వీక్షించడం విశేషం. ఫోక్‌సాంగ్స్ అంటేనేతెలంగాణ ప్రాంతం, అక్కడి భాష,యాస మనకు గుర్తుకొస్తుండగా ఇప్పుడు అనంతపురాన్ని కూడా సొట్టబుగ్గల ఫోక్ సాంగ్ ఆ కోవకు తీసుకెళుతోందనడంలో ఎలాంటి సందేహం లేదనిపిస్తోంది. అనంతపురంలోని ఆర్ఆర్ఆర్ పంక్షన్‌హాల్‌లో శనివారం రాత్రి అట్టహాసంగా జరిగిన ‘సొట్టాబుగ్గల పిల్లో’ ఫోక్ సాంగ్ విడుదల కార్యక్రమానికి అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్మెన్ బల్లా పల్లవి, రూరల్ సీఐ శేఖర్, అబ్బ టి.వి డాక్టర్ హరిప్రసాద్, నిర్మాత సురేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై పాటలో హీరో, హీరోయిన్‌గా నటించిన అజయ్‌రాహుల్ (ఉరవకొండ), దుర్గప్రియ (బెంగళూరు), సంకేతిక బృందంతోకలిసి పాటను విడుదల చేశారు. వక్తలు మాట్లాడుతూ ఫోక్ సాంగ్‌లో అజయ్‌రా హుల్, దుర్గప్రియ బృందం ఎంతో అందంగా నటించగా పాటచిత్రీకరణ, లోకేషన్లు చాలా బాగున్నాయన్నారు. పాట రచయిత, నిర్మాత గ్రీన్ ల్యాండ్ సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికే పరిమితమవుతూ వస్తున్న ఫోక్ సాంగ్స్‌ను ఇప్పుడు అనంతపురం జిల్లా నుంచి రూపొందించి విడుదల చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ఫోక్ సాంగ్‌లో తన కొడుకు అజయ్‌రాహుల్ హీరోగా నటించడం విశేషమన్నారు. సివిల్స్‌కు సిద్ధమవుతున్న అజయ్‌రాహుల్ ఇదివరకే ‘రుద్రాక్షపురం’ సినిమాతో హీరోగా ఇండస్ట్రీకు పరిచయమై మంచి పేరు తెచ్చుకున్నాడని ఆయన హీరోగా నటించిన ‘ఆగస్టు 6 రాత్రి అసలు ఏం జరిగింది’ సినిమా విడుదలకు సిద్ధంగా ఉందన్నారు. పాటలో హీరోయిన్‌గా నటించిన బెంగళూరుకు చెందిన దుర్గప్రియ బాగా నటించారని అభినందించారు. పాటను ఆమిద్యాల, గుత్తి తదితర ప్రాంతాల్లో చిత్రీకరించడం జరిగిందన్నారు. ఫోక్ సాంగ్‌కు దుర్గా తమ్మినేని డైరెక్ట్‌చేసి కొరియోగ్రఫీ అందించారు. సంగీతాన్ని అరున్‌కేస్, గానం సూ ర్తి, జితేందర్, వెంకీ కమ్‌రమ్, అసిస్టెంట్ కొరియోగ్రఫీ కన్నా యాదవ్, ఎడిటింగ్ సన్విక స్టూడియోస్, డీఐ గిరి కలరిస్ట్, ఏఎస్ఆర్ షార్ట్ ఫిల్మ్స్ రమేష్ నీల్ క్రియేటివ్ హెడ్‌గా వ్యవహరించారు.

## స్వామివారి పాదాలను తాకిన సూర్యకిరణాలు



సూర్యకిరణాలు స్వామివారి పాదాలను తాకిన దృశ్యం

గుత్తి, మార్చి 22 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో వెలసిన పురాతన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో ఆదివారం ఉదయం అద్భుతం చోటుచేసుకుంది. సూర్యోదయం కాగానే ఉదయం 6.45 నుండి 6.55 నిమిషాల వరకు సూర్యకిరణాలు స్వామివారి పాదాలను తాకాయి. అద్భుతమైన తేజస్సుతో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అపూర్వ ఘట్టంతో భక్తాదులు పులకించి పోయారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు గావించారు.

## కళ్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ బీకే పార్థసారథి.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న హిందూపురం ఎంపీ. బీ.కే. పార్థసారథి

కనగానపల్లి మార్చి 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బీసీ కాలనీ టు నందు ఎంపీ నిధులు 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీ భక్త కనకదాస కళ్యాణమండపం నిర్మాణ పనులను ఆదివారం హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీ.కే. పార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ బీ.కే. పార్థసారథి మాట్లాడుతూ కళ్యాణమండపం పనులను శరవేగంగాను నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్ల కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మునుగు పోతులయ్య,డీ ఈ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ భాస్కర్, కురుబ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్జీలు ఇచ్చిన ఫలితం శూన్యమే

### గుత్తేదారుడు నన్ను అరెస్టు చేయించి వారి పనులు చేసుకుంటున్నారు

### రైతు కష్టాలు అధికారులు పట్టించుకోరా

రొళ్ల మార్చి 22 (ప్రభాతవార్త)





తన ఆవేదనను తెలియపరుస్తున్న రైతు ఉమేష్ ,భూమికి సంబంధించిన దస్తావేజులు చూపుతున్న దృశ్యం

మండల పరిధిలోని బీజీహళ్లి గ్రామానికి చెందిన రైతు ఉమేష్ పలు మార్లు మండల ఉన్నతాధికారులకు భూ సమస్యపై అధికారులకు అర్జీలు ఇచ్చిన ఫలితం మాత్రం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కూటమి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన హున్స్ కుంట , మల్ల సముద్రం గ్రామాల బీటీ రోడు ముంజురైన విషయము విధితమే. కానీ నిర్మాణంలో ఉన్నటువంటి రోడ్డును వదిలేసి కక్ష పూరితంగా పట్టా భూమిలో రోడ్డు వేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆవేదన వెళ్లగక్కడు. దీనిపై పలు మార్లు తాహసిల్దార్లకు అర్జీ ఇచ్చిన ఫలితం మాత్రం కాన రాలేదని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మండల జిల్లా ఉన్నతాధికారుల స్పందించి తమకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గుత్తేదారులు తనపై ఉద్దేశపూర్వకంగా పోలీసును పిలిపించి స్టేషన్ దగ్గర కూర్చోబెట్టి వారంతకు వారు పని చేసుకుంటున్నారని నిస్సహాయ స్థితిలో రైతు బాధను చెప్పుకున్నాడు. ప్రజా ప్రతినిధులు కానీ జిల్లా ఉన్నతాధికారులు గాని స్పందించి నాకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గుత్తేదారులు తీరు మార్చుకోవాలన్నారు. పట్టా పొలంలో రోడ్డు వేయడమే కాకుండా తనపై లేనిపోని కేసులు జమ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన గుత్తిదారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ప్లానింగ్ లో ఉన్నటువంటి దారికి రోడ్డు వేస్తే సరే కానీ తన పట్ట పొలంలో రోడ్డు వేయడం ఎంతవరకు న్యాయమన్నారు. ఇది ఇలాగే కొనసాగితే స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి దృష్టికి తీసుకు వెళతానని ఆవేదన వ్యక్తం చేశారు.

## క్రికెట్ టోర్నీ లో విజేతగా గౌడనకుంట జట్టు

అమరాపురం మార్చి 22 ప్రభాతవార్త



గౌడనకుంట జట్టుకు షీల్డ్ అందిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని తమ్మడేపల్లి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని నాలుగు రోజులపాటు టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్లు గ్రామ పెద్దల సహకారంతో యువకులు నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలోని దాదాపు పది జట్లు టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనగా ఫైనల్ నందు విజేతగా గౌడనకుంట జట్టు నిలిచింది. విన్నర్ జట్టు గౌడనకుంట క్రీడాకారులకు షీల్డ్‌తో పాటు మొదటి బహుమతి 15వేలు రూపాయలు దాత సర్పంచ్ సదానంద గౌడ్ చేతుల మీదుగా బెంగళూరు కృష్ణమూర్తి, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి హెచ్ .పి. హనుమంతరాయ తదితరులు అందజేశారు. అదేవిధంగా ద్వితీయ బహుమతిని రన్నర్ జట్టు నాగోనపల్లి క్రీడాకారులకు దాత మాజీ ఎంపిటిసి చంద్రప్ప 10 వేల రూపాయలు మరియు షీల్డ్ ను స్థానిక నాయకుల సమక్షంలో చేశారు అందజేశారు. అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును నాగోనపల్లి క్రీడాకారుడు కృష్ణ కు అందజేసి యువకులు మరియు నాయకులు, గ్రామ ప్రజలు క్రీడాకారులను అభినందించారు. పండుగల సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా యువతకు చెడు వ్యసనాలు నుండి తప్పించడంతోపాటు మానసిక శారీరక సంతృప్తిని అందించడానికి తోడ్పడుతుందన్నారు. గెలుపుతో పాటు ఓటమిని కూడా సమానంగా స్వీకరించాలని ఈ సందర్భంగా సర్పంచ్ సదానంద గౌడ్, బెంగళూరు కృష్ణమూర్తి, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి హెచ్.పి. హనుమంతరాయ, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, పిజె తిప్పేస్వామిలు క్రీడాకారులకు తెలియజేశారు. ఉగాది పండుగ సందర్భంగా నాలుగు రోజులపాటు ఉత్సాహంగా యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మ్యాన్ ఆఫ్ ది సిరీస్ షీల్డ్ అందిస్తున్న దృశ్యం

## సిఐటియు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

తాడిపత్రిటౌన్, మార్చి 22 ప్రభాతవార్త



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

నంద్యాలలో ఏప్రిల్ 17,18, 19 తేదీల్లో నిర్వహించనున్న సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తాడిపత్రి ప్రాంతంలోని సిమెంట్ పరిశ్రమల ప్రాంతాల్లో ఆదివారం విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్.వి.నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీసవేతనాలు అమలుచేసి, వారినిరెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సిమెంట్ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న అన్యాయాలపై మహాసభల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కోట్లరూపాయల లాభాలుఆర్జిస్తున్న సిమెంట్ కంపెనీలు కార్మికులకు తగిన వేతనాలు, హక్కులు ఇవ్వడం లేదన్నారు. 2023 జూన్‌లో జరిగిన వేతన ఒప్పందం ప్రకారం పర్మినెంట్ కార్మికులకు మాత్రమే వేతనాలు పెంచగా, కాంట్రాక్ట్ కార్మికులను పూర్తిగా విస్మరించారన్నారు. రాయలసీమలోని కడప, అనంతపురం, నంద్యాల, జగ్గయ్యపేట, పల్నాడు, అనకాపల్లి ప్రాంతాల్లో దాదాపు 40వేలమంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తూ నెలకు 12 వేల నుండి 20వేలలోపే జీతాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ హక్కులు అమలు చేయడం లేదన్నారు. సిమెంట్‌కంపెనీలకోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇప్పటికీ న్యాయం చేయలేదని, వారికి శాశ్వత ఉద్యోగాలు కల్పించకుండా కాంట్రాక్ట్‌కార్మికులుగా మాత్రమే నియమించడం అన్యాయమన్నారు. కార్మికుల హక్కుల కోసం సిఐటియు ఎప్పటికీ రాజీ పడదని, సంఘటిత పోరాటాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడం ద్వారా కార్మికుల సమస్యలను దేశవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేయవచ్చని తెలిపారు. సిమెంట్ పరిశ్రమలోని కార్మికులు పెద్దఎత్తున మహాసభలకు హాజరై, ఐక్యంగా పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.నాగమణి, టి.గోపాల్, ఎం.రామాంజనేయులు, ఎన్‌టీఆర్ శ్రీనివాస్, లతీఫ్, ప్రసాద్, మంత్రి వరలక్ష్మి, ఉమాగౌడ్, హనుమంత్‌రెడ్డి, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి మాఫియా.. ఇసుక దోపిడి..పచ్చని చెట్ల నరికి వేత..వీటిని ఆపేదెప్పుడు

అగళి, మార్చి 22 ప్రభాతవార్త

అగళి మండలంలో కణిజ సంపదను దోపిడి చేస్తున్నారు. నిరుపేదలు ఇండ్లు, మరుగుదొడ్ల నిర్మాణానికి, ప్రభుత్వకార్యాలయాలు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఇసుకను వాడుకోవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పేదలు ఉచితంగా ఇసుకను సొంత పనులకు వాడుకోవచ్చు. ఇదే అదునుగా చేసుకున్న దోపిడి దారులు చక్కగా సువర్ణ ముఖి నదిలో ఇసుకను తోడి కర్ణాటక రాష్ట్రం శిర, మధుగిరి, వసికెర తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సొంత పనులకు వాడుకోవడానికి ఉచిత ఇసుక వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఇంక ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా ఇళ్ల నిర్మాణాలు త్వరలో ప్రారంభం అవుతాయి. వాటి నిర్మాణానికి ఇసుక అవసరం. ఇప్పటికే కొందరు స్వార్థపరులు సువర్ణ ముఖి నదిలోనిఇసుకను తవ్వేశారు. ఒక పక్క ఇసుక, మరోపక్క మట్టిని మాయం చేస్తున్నారు. చెరువులోని మట్టిని మండలంలోని రైతులు వక్క, కొబ్బరి ఇతర పొలాలకు తరలించి సారవంతం చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది కాని దీనిని అదునుగా చేసుకుని కొందరు స్వార్థ పరులు ఇక్కడి చెరువులోని మట్టిని కర్ణాటకకు తరలించి సొమ్ముచేసుకుంటున్నారని రైతులు విమర్శిస్తున్నారు. మరో పక్క పచ్చనిచెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా నరుకుతూ పర్యవరణాన్ని నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కణిజ సంపదను ఇలా దోపిడి చేయడంతో మండలం ఒక రకంగా నష్టపోతోంది. అగళి మండలంలోని రైతులు ఇసుకను, మట్టిని వాడుకుంటే తప్పు లేదు కానీ, దీనిని అదునుగా చేసుకుని కర్ణాటకకు తరలిస్తే ఎంత వరకు న్యాయమని రైతులు ప్రశ్నిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని రైతులు కానీ, అధికారులు కానీ ఒక దోసెడు ఇసుకను కానీ, పట్టెడు మట్టిని కానీ ముట్టనివ్వరు, అలా చేస్తే వారు జైలుకు పోవాల్సిందే.. అలాంటి కఠిన నిబంధనలను కర్ణాటక ప్రభుత్వం ఆచరిస్తోంది. అలాంటి నిబంధనలను విధించింది. విలువైన కణిజ సంపద దోపిడి వల్ల మండలం ఒక రకంగా నష్టపోతోంది. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని మట్టి మాఫియాను అరికట్టడం, ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడం, పచ్చని చెట్ల నరికి వేతన ఆపడం మూలంగా మండలానికి ఎంతో ఉపయోగం చేసిన వారు అవుతారని మండల రైతులు కోరుతున్నారు.

## ఘనంగా పోతలప్ప స్వామికి, జోతుల, బోనాలు

చెన్నేకొత్తపల్లి, మార్చి 22 ప్రభాతవార్త


అమ్మవారి మూల విరాట్

చెన్నేకొత్తపల్లి మండలంలోని మేడాపురం గ్రామంలో ఆదివారం పోతలయ్య స్వామికి గ్రామంలోని, ప్రజలు భక్తిశ్రద్ధలతో జ్యోతుల బోనాలు పట్టారు. ఆదివారం తెల్లవారుజా మునని మహిళలు తలంటి స్నానం చేసి భక్తిశ్రద్ధలతో మట్టి పాత్రలో బోనం వండి బోనం దుత్తను తలపైన ఎత్తుకొని దప్పులు వాయిద్యాలతో ఊరేగింపుగా నూతనంగా నిర్మించిన పోతలప్ప స్వామి ఆలయానికి చేరుకొని గుడి చుట్టూ మూడు పర్యాయాలు ప్రదక్షిణలు చేసి స్వామివారి ముందు నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆరు గంటలకు పోతలయ్య స్వామికి గావులు పట్టారు. ఈ కార్యక్రమం తిలకించేందుకు గ్రామంలో నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులుస్వామివారికి పొట్టేళ్లను కోళ్లను బలి ఇచ్చారు ఎలాంటి మంచినీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కార్యకర్తలు భద్రతా చర్యలు చేపట్టారు.

## ప్రలోభాలకు లోనుకాకుండా వైసిపి జెండానే మీ ఎజెండాగా పనిచేశారు..

రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి..


కౌన్సిలర్లకు సన్మానిస్తున్న వైసిపి పార్టీ నాయకులు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి.

మడకశిర టౌన్ మార్చి 22 ప్రభాతవార్త

ప్రలోభాలకు లోను కాకుండా పార్టీ జెండానే అజెండాగా భావించి పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మీరే నిజమైన కార్యకర్తలు అని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి కొనియాడారు. కౌన్సిలర్ల పదవీకాలం ముగియడంతో మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు రామచంద్ర రెడ్డి స్వగృహంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మడకశిర టౌన్ పార్టీ కమిటీలు మరియు డిజిటలైజేషన్ పూర్తి చేయడంలో పట్టణ నాయకులు మరియు కార్యకర్తల భాగస్వామ్యం గురించి ప్రస్తావిస్తూ అందరి కష్టం మరియు అందరికీ పార్టీ పట్లఉన్న నిబద్ధతవల్లనే ఇది సాధ్యమైందని వైసీపీ రాష్ట్రసంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, బార్‌కౌన్సిల్ అధ్యక్షులు అశ్వత్తనారాయణ తెలిపారు. దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో,మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాలతో, వైఎస్సార్సీపీ జెండాకి కట్టుబడి, ఎన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకుండా, పార్టీ మారకుండా వైసీపీ జెండానే మా ఎజెండా అని ఎలుగెత్తి చాటిన కౌన్సిలర్లు అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో, మాజీ చైర్మెన్ లక్ష్మి నరసమ్మ జయరాజు మాజీ వైస్ చైర్మన్ రామ చంద్రారెడ్డి , రిహానా ఆన్సర్ ఖాన్, తిమ్మక్క అంజన్. సరస్వతమ్మ శ్రీనివాసులు.సతీష్ రెడ్డి. కోఆప్షన్ సభ్యు లు కృష్ణమూర్తి, సైఫుల్లా, ఫక్రుద్దిన్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సా ర్సీపఉపాధ్యక్షులు మధు, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు ఆరోన్ భాష.సీనియర్ నాయకులు తిమ్మప్ప. జగన్నాథ్ రెడ్డి. పట్టణ కార్యదర్శులు నరసింహా స్వామి. అంజలి.బాబా ఫక్రుద్దిన్, మారుతి,వార్డు అధ్యక్షులు వెంకటేష్.సుధీర్.రాజశేఖర్, మాళప్ప,రమేష్, చిరంజీవి, మారుతి, రంగ నాథ్, గోపాల్, శబరిష్ మణికంత, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

తాడిమర్రి మార్చి 22 (ప్రభాతవార్త)


ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు

వైసీపీ రాష్ట్ర నాయకులు తాడి మర్రి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండ ల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక మెగా గ్యాస్ట్రో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ విజయ్ గ్యాస్ట్రో అండ్ లివర్ వైద్యుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా అనేక గ్రామాల నుండి పెద్ద ఎత్తున రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకు న్న రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర నాయకులు తాడిమరి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల కు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. మునుముందు మరెన్నో ఉచిత వైద్య శిబిరాలనునిర్వహించి పేదలకు తమవంతు సహాయసహకారాలు అందజేస్తా మని అన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీమండలకన్వీనర్ ఆర్వేటి రామాంజనే యులు, మాజీ సచివాలయాల కన్వీనర్లు మల్లప్ప గారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, బాలంరాజశేఖర్‌రెడ్డి, కోఆప్షన్‌మెంబర్ బాబాఫక్రుద్దీన్, ఎంపీటీసీ లక్ష్మన్నతోపాటు పెద్దఎత్తున వైసీపీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

ధర్మవరంటౌన్ , మార్చి 22 ప్రభాతవార్త


లక్ష్మీచెన్నకేశవపురంలో ఓ ఇంటిలో సోదాలు నిర్వహిస్తున్న వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, సిబ్బంది

పట్టణంలో ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా వన్‌టౌన్ సీఐ నాగేంద్రప్ర సాద్ ఆధ్వర్యం లో సిబ్బంది ఆదివారం శ్రీలక్ష్మీ చెన్నకేశవపురంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్టు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లలో, ఖాళీస్థలాలు, రౌడీషీటర్లు, అనుమానం కల్గిన వ్యక్తుల ఇళ్లలో సీఐ నాగేంద్రప్రసాద్, వన్ టౌన్, టూటౌన్ సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం సీఐ ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలగురించి అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ఈ తనిఖీల్లో వన్ టౌన్ ఎస్ఐ ఉమాదేవి పాల్గొన్నారు.

## ఊజి మాత్రలు మింగి యువకుడు ఆత్మహత్య

బత్తలపల్లి, మార్చి 22 ప్రభాతవార్త


ఆత్మహత్య చేసుకున్న పెదబాబు

ఉద్యోగం రాకపోవడంతో నిరుద్యోగి యువకుడు శనివారం ఊజి మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం సూర్యచంద్రాపురం గ్రామంలో చోటు చేసుకుంది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు.. సూర్యచంద్రాపురం గ్రామానికి చెందిన దేవరకొండ వెంకటనారాయణకు ఇద్దరు కుమారులు సంతానం. వారిలో పెద్ద కుమారుడు దేవరకొండ పెద్దబాబు(26) డిగ్రీ, టీటీసీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. అప్పుడప్పుడు కడుపునొప్పితో సైతం బాధపడుతూ ధర్మవరం, బత్తలపల్లి ఆసుపత్రిలో చూపించుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శనివారం ఉదయం 9 గంటల సమయంలో ఇంటిలో ఎవ్వరూ లేని సమయంలో పెద్దబాబు ఇంటిలో దరుశనగ కాయలు ఊజి పట్టకుండా ఉండటానికి వాడే క్రిమిసంహారక ఊజి గుళికలు మింగినాడన్నారు. స్థానికులు గమనించి వెంటనే ఆర్డీటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారని వైద్యులు ప్రకటించినట్లు తెలిపారు. నాకుమారుడు పెద్దబాబు ఉద్యోగం రాలేదని, కడుపు నొప్పితో బాధపడుతూ బ్రతుకు మీద విరక్తి చెంది చనిపోయినట్లు మృతుని తండ్రి వెంకటనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు.

## మంచికి మంచి చెడు అలవాట్లకు ప్రయత్నిస్తే తోలు తీస్తా ఎస్సై సుధాకర్ యాదవ్


ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సుధాకర్ యాదవ్

సోమందేపల్లి మార్చి 22 ప్రభాతవార్త

మండలానికి కొత్తగా వచ్చాడు మంచిగా ఉన్నాడు అనుకుంటున్నారేమో, నేను మంచికి మంచి, చెడుకి చెడు ని ఎవరైనా చెడు అలవాట్లకు, చెడు ప్రలోభాలకు శాంతి భద్రత విగాతాలకు ,పాల్పడితే, ప్రయత్నిస్తే తోలు తీస్తా అని ఎస్సై సుధాకర్ యాదవ్ హెచ్చరించారు. ఆదివారం నూతన యస్ ఐ సుధాకర్ యాదవ్, స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు యస్ఐ మాట్లాడుతూ ఆటోలో ముందర సీట్లో ప్రయాణికులను కూర్చోబెట్టుకుని డ్రైవింగ్ చేస్తే ఎంత ప్రమాదం, తెలుసా పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కిస్తే ఎన్నో ప్రమాదాలు జరుగుతాయన్నానరు.ప్రతి డ్రైవరు లైసెన్స్ చేసుకొని, యూనిఫామ్ వేసుకుని వాహనం నడపాలన్నారు.నిత్యం ఎంతో మంది ప్రయాణికులతో పాటు వివిధ రోగాలున్న రోగులను ఆసువత్రులకు వివిధ ప్రాంతాలకు చేరుకోవాల్సిన వారిని గమ్యస్థానాలకు చేరుస్తుంటారు కనుక వారి కుటుంబాలు వారి ప్రాణాలు తమపై నమ్మి ఆటోలలో ప్రయాణిస్తుంటారని అందుకోసం ప్రతి ఒక్కరూ సున్నితమైన డ్రైవింగ్‌తో ముందుకు సాగాలని తెలిపారు.కొత్తగా వచ్చాడు, ఏదో పాఠం చెబుతున్నాడు, ఇతనుచెప్పింది విని మన పని మనము చేసుకున్నదాం అనుకున్నారేమో, నేను టీచర్ ని కాను పాఠలు చెప్పేకి, అతి ప్రసంగాలు ఎక్కువ చేస్తే తాట తీస్తా, తోలు తీసి మీ తోక కత్తిరిస్తా అంటూ ఆటో డ్రైవర్లకు ఘాటు హెచ్చరిక చేసారు.ఎప్పుడైనా క్షనికావేశాలకు, చెడు ప్రవర్తనలకు దూరంగా ఉండాలని, ప్రమాదాలు, సమస్యలు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉంటుందని అందుకోసం ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో ముందుకు వెళ్లామని ఈ సందర్భంగా యస్ ఐ సుధాకర్ యాదవ్ సూచించారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి నర్సింగ్ అప్ప, సీఐ రాఘవన్, ఏఎస్ఐ, పోలీసులు, ఆటో డ్రైవర్లు, పెద్ద ఎత్తున ఉన్నారు.

## బోయ ముష్టురప్ప పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పాలబండ్ల శ్రీరాములు, టీడీపీ నాయకులు


నివాళులర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మార్చి 22 ప్రభాతవార్త

మండలంలోని సుగేపల్లి గ్రామానికి చెందిన బోయ ముష్టురప్ప అనారోగ్యం సమస్యతో మృతిచెందాడు విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండల పార్టీ కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు స్థానిక టీడీపీ నాయకులతో కలసి గ్రామంలో వారి నివాసంలో పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులు వారి పరమార్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేసు, సర్పంచ్ వనిత మల్లికార్జున, డీలర్స్ శ్రీనివాసులు, నలమల్ల, ఉప సర్పంచ్ మంజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మఠం చంద్రశేఖర్, నాయకులు మల్లికార్జున గౌడ్, చనమల్ల వార్డ్ నెంబర్ లక్ష్మన్న కలిసి నివాళ్లు అర్పించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల మధ్యాన్న భోజనంపట్ల గరికపాటి వ్యాఖ్యలు దారుణం

-హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్

ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అందించే మధ్యాన్న భోజనంపట్ల ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్ నాయక్ మండిపడ్డారు. ఆదివారం ఆయన ఉరవకొండ పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతిగృహాలను సందర్శించి విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బి.మోహన్‌నాయక్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు భోజనంతోపాటు పాలు, గుడ్డు, పుస్తకాలు,


విద్యార్థులతో కలిసి భోంచేస్తున్న బి.మోహన్‌నాయక్

దుస్తులు ఇస్తే ఇక చదువేమోస్తుందని చదువుకోవాలన్నపుడు మీతిండి మీరు తినాలి, మీ బట్టలు, పుస్తకాలు మీరే తెచ్చుకోవాలని వాఖ్యలు చేయడం పేదలను అవమానపర్చినట్టేనని వాపోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి, వారికి భోజనం, పుస్తకాలు అందిస్తే విద్యార్థులు ఎలాంటి సమస్యలు లేకుండా నిశ్చింతగా బాగా చదువుకొని వృద్ధిలోకి వస్తారన్న సంకల్పంతో ప్రభుత్వాలు వివిధ పథకాలను అమలు చేస్తుంటే వాటిని విమర్శించడం మేధావిగా చెప్పుకునే గరికపాటికి తగదన్నారు. గరికపాటి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మకుమార్, చక్రి, రమేష్, భాస్కర్, అశోక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఉండబండ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

- వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దర్శించుకున్న భక్తులు

ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త


వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవారి మూలవిరాట్‌లు

నియోజకవర్గంలోని విడపన కల్లు మండలం ఉండబండ వీరభద్రస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం ఛైత్ర శుద్ధ చవితి ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. తెల్లవారుజామున స్వామి, అమ్మవార్ల మూటవిరాట్‌లకు అర్చకులు అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచే కాకుండా కర్నాటక ప్రాంతం నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం

ఆపరేషన్ వజ్ర ప్రహార్ నిర్వహించిన పోలీసులు..


డ్రగ్స్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలపై పోలీసులు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు మార్చి 22 ప్రభాతవార్త

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని. కొత్తచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఎం శంకర్ అన్నారు.. రాష్ట్ర డిజిపి, మా దక ద్రవ్యాలు చీఫ్, జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి సబ్ డివిజన్ పరిధిలోని 50 మంది పోలీసులతో కొత్తచెరువు మండల కేంద్రం నెహ్రు సర్కిల్ నందు కా ర్డెన్ చర్చ్ లో భాగంగా ఆపరేషన్ వజ్ర ప్రహార్ కార్యక్రమం ను నిర్వహించారు ఈ సందర్భంగా సర్కిల్ నందు పోలీస్ అధికారులు గ్రామ ప్రజలతో మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ముఖ్యంగా గంజాయి డ్రగ్స్ బ్రౌన్ షుగర్ హెరాయిన్ తదితర వాటి పై అవగాహన కల్పించారు రోడ్డు భద్రత విషయాలు దృష్ట్యా ద్విచక్ర వాహనదారులు వాహనాలకు ఆర్సి లేకపోవడం, లైసెన్స్ లేకపోవడం హెల్మెట్ లేకపోవడం మద్యం సేవించి వాహనాల నడపడం త్రిబుల్ రైడింగ్ తదితర కారణాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందు నా వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు అలాగే కొత్తచెరువు మండలంలో ఉన్న రౌడీ షీటర్ల ను స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు అనంతరం పోలీసు అధికారులు మాదకద్రవ్యాల వినియోగంపై ఏర్పడే అనర్థాల గురించి ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు డ్రగ్స్ లేని సమాజం స్థాపనే మా లక్ష్యమని పోలీసు అధికారులు అన్నారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బుక్కపట్నం కొత్తచెరువు సంబంధించిన పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పరుగు పందెం పోటీలు

నిర్వాహకులు బాలరాజు, సాకే సాయికుమార్

ధర్మవరం రూరల్ మార్చి 22 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలు అయిన అనంతపురం, పుట్టపర్తి జిల్లాల వారికి ధర్మవరం మండలం లోని గొట్లూరు గ్రామంలో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల (మంకాలమ్మ దేవాలయం దగ్గర) మార్చి 27వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బాలరాజు, షాకే సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ పరుగు పందెం శ్రీరామనవమి సందర్భంగా రెండు కిలోమీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. పరుగుపందెంలో గెలిచినవారికి మొదటి బహుమతి గా రూ.5,016, రెండవ బహుమతిగా రూ.3,016, మూడవ బహుమతిగా రూ.2,016, నాలుగవబహుమతిగా రూ.1,016 ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ పరుగు పందెం పోటీలకు అనంతపురం జిల్లా , పుట్టపర్తి జిల్లా వారు పాల్గొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు కే. బాలరాజు సెల్ నెంబర్ 9703832 051 కు గాని, సాకే సాయి కుమార్ సెల్ నెంబర్ 6301112051 కు సంప్రదించగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఆర్థిక సమస్యల పరిష్కారానికై 24న ఉరవకొండలో నిరాహార దీక్ష

-ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఆర్.రామప్పచౌదరి

ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 24వ తేదీన మంగళవారం ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ఆం ధ్రప్రదేశ్ యుటీఎఫ్ ఆధ్వర్యంలో ఒక రోజు నిరాహార దీక్ష నిర్వహించడం జరుగుతుందని ఫెడరేషన్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి తెలిపారు. పట్టణంలోని స్థానిక యుటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన జిల్లా కార్యదర్శి సంజీవ్‌కుమార్ ఇతర నాయకులతో కలిసి మాట్లాడారు. రామప్పచౌదరి మాట్లాడుతూ గత ప్రభుత్వం 11వ పీఆర్‌సీ అమలుతోపాటు ఆర్థిక ప్రయోజనాలు అందించడంలో వ్యవహరించిన తీరువల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థికంగా తీవ్ర నష్టాలకు గురి కావాల్సి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారితే మా కష్టాలు తొలుగుతాయని కొత్త ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఆశించామన్నారు. సమస్యలు పరిష్కారం అవుతాయని గత రెండు సంవత్సరాలుగా వేచి చూశామని అయితే అడపాదడపా కొన్ని బకాయిలు చెల్లించడంతప్ప మా సమస్యలు తీరలేదన్నారు. అన్నింటికీ మించి ఉద్యోగులకు 12వ పీఆర్‌సీ 07-02-2023 నుంచి అమలు కావలసి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినా ఇంతవరకు 12వ పీఆర్‌సీ కమీషనర్‌ను నియమించలేదని సకాలంలో డీఏలు ఇవ్వకుండా వాయిదాలు వేస్తున్నారని, రిటైర్ అయిన వారికి 18 నెలలు కాలంగా గ్రాట్యూటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించడంలేదన్నారు. వీటన్నింటి నేపథ్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలో అసంతృప్తి పెరగకుండా బడ్జెట్ సమావేశాల నాటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికు లక్ష పోస్టుకార్డులను పంపామని దాదాపు 15,000 మందితో ఫిబ్రవరి 17వ తేదీన విజయవాడలో ధర్నా చేశామని అయినా ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకపోవడంతో మరొకమారు ఉద్యమించాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందన్నారు. పీఆర్‌సీ కమీషన్ ఛైర్మెన్‌ను వెంటనే నియమించాలని, 29శాతం ఐఆర్ వెంటనే ప్రకటించి పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, ఉద్యోగుల పెన్షనర్ల బకాయిలు చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 24న ఒక రోజు నిరాహార దీక్ష అనంతరం ఏప్రిల్ 1,2 తేదీల్లో రెండు రోజుల నిరాహార దీక్షలు, 15 నుంచి 19 వరకు రాష్ట్రస్థాయిలో 5 రోజులు నిరాహార దీక్షలు ఉంటాయన్నారు. దీక్షలకు ఉపాధ్యాయులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శేఖర్, ఆడిట్ మెంబర్ బండయ్య, వజ్రకరూరు, విడపనకల్లు, ఉరవకొండ మండలాల ప్రధాన కార్యదర్శులు ప్రసన్నకుమార్, రఘు, ఉమాపతి, అధ్యక్షులు లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, నాయకులు శివ, శ్రీనివాసగుప్త తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీనివాసమూర్తి ను సన్మానించిన ఎపి స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్ యాదవ్

గుడిబండ మార్చి 22 ప్రభాతవార్త


శ్రీనివాసమూర్తిను సన్మానిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమీషనర్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా శ్రీనివాస్ మూర్తి ను ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్ యాదవ్ తన అనుచరులతో కలిసి శ్రీనివాస్ మూర్తి ను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులుగా డాక్టర్ శ్రీనివాసమూర్తి నియమితులవ్వడం హర్షించదగ్గ విషయమని అయన బాలల హక్కులు,అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తారని ఆశిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు జవనడుకు రంగ, టీడీపీ నేతలు ఈశ్వరయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు జంతుబలులు

బత్తలపల్లి, మార్చి 22 ప్రభాతవార్త


బత్తలపల్లిలో విశేష పూజలందుకుంటున్న గంగమ్మ తల్లి , గంగమ్మతల్లికి బోనాలు తీసుకువచ్చిన గ్రామస్తులు.

ఉగాది పండుగ అనంతరం ప్రజలు పలు దేవాలయాలలోని దేవతా విగ్రహాలు ముందు ఆదివారం జంతుబలులు నిర్వహించారు. గురువారం ఉగాది పండుగను వైభవంగా నిర్వహించుకున్న తెలుగు ప్రజలు మరుసటి దినం అనాదిగా నిర్వహించే జంతుబలులుతో ఆనందంగా గడిపారు. పండుగ మరుసటి దినం శుక్రవారం, శనివారం రావడంతో కొన్ని గ్రామాల్లో శుక్రవారం జంతుబలులు నిర్వహించగా, మరికొందరు ఆదివారం జంతుబలులలు నిర్వహించారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని గంగమ్మను ప్రత్యేకంగా పూలు, నిమ్మ, వేప, ఆకులతో ఆలంకరించారు. భక్తులు అమ్మవారికి బానము నైవేద్యంగా సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చాలని, ఆ తల్లి కరుణా కటాక్షం తమపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఆనంతరం అమ్మవారికి జంతుబలులు ఇచ్చారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు జంతుబలులు గావించి పంటలు పుష్కలంగా పండాలని దేవతలను వేడుకున్నారు. అనంతరం ఆయా గ్రామాలలో టెంకాయలు, చీనిపండ్లు విసురుతూ పందాలు ఆడారు.

## ఒక రోజు నిరాహారదీక్షకు అనుమతి ఇవ్వండి

ధర్మవరంటౌన్ , మార్చి 22 ప్రభాతవార్త


సీఐనాగేంద్రప్రసాద్ కు వినతి పత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారం ఈనెల 24న మంగళ వారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే నిరాహారదీక్షకు అనుమతి ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డిలు వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ ను కలిసి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారానికి చేపట్టే ఈ దీక్షకు ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.

04ATP22_04ATP22.qxd 22-03-2026 PM 10:36 Page 1



# యుద్ధ ప్రాతిపదికన హెచ్ఎల్సీ ఆధునికీకరణ చేపట్టాలి

## - జూలైలో సాగునీరు అందాలంటే తక్షణం రూ.100 కోట్లు కేటాయించాలి
## - కాలువల మరమ్మతులకు అదనంగా రూ.430 కోట్లు అవసరం: సిపిఐ నేత జగదీష్

కళ్యాణదుర్గం, మార్చి 22 ప్రభాతవార్త

హెచ్ఎల్సీ (హై లెవల్ కాలువ) ఆధునికీకరణ పనులను యుద్ధ ప్రాతి పదికన చేపట్టి, కాలువల సమగ్ర మరమ్మతులకు తక్షణం రూ.430 కోట్లు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జగదీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివా రం కళ్యాణదుర్గంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. కర్ణాటకలోని తుంగభద్ర డ్యాం నుంచి ఆంధ్రప్రదేశ్ లోని ఆయకట్టుకు సాగునీరు చేరేందుకు హెచ్ఎల్సీ కాలువ కీలకమని పేర్కొన్న ఆ యన, ప్రస్తుతం కాలువ పొడవునా గండ్లు, రంధ్రాలు, లీకేజీలు అధికంగా ఉండటంతో డిస్ట్రిబ్యూట రీలకు నీటి సరఫరా సక్రమంగా జరగడం లేద న్నారు. దీని కారణంగా చివరి ఆయకట్టుకు నీరు చేరక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలు వల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని,"తుమ్మితే ఊడిపోయే ముక్క ల"లా ఉన్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

రాబోయే జూలైలో సాగునీరు మళ్లించా లంటే కనీసం రూ.100 కోట్లు తక్షణం విడుదల చేసి అత్యవసర మరమ్మ తులు చేపట్టాలని సూచించారు. సీజన్‌లో 32.5 టీఎంసీల నీటిని వినియో గించే సామర్థం ఉన్నప్పటికీ, కాలువల దుస్థితి కారణంగా ప్రస్తుతం కేవలం 20 టీఎంసీల నీటినే వినియోగిస్తున్నామని తెలిపారు. గతంలో టిడిపి నాయకు లు పయ్యావుల కేశవ్, కాల్వ శ్రీనివాసులు హెచ్ఎల్సీ ఆధుని కీకరణ కోసం పాదయాత్రలు నిర్వహిం చినప్ప టికీ, ప్రస్తుత ప్రభుత్వం పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చూపు తోందని విమర్శించారు. కర్ణాటక పరిధిలో 105 కిలో మీటర్ల కాలువను సమర్థం గా నిర్వహిస్తున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కేవలం 1500 క్యూసెక్కుల నీటినే తరలించే పరిస్థితి నెలకొన్న దన్నారు. ఈ సమస్యలపై రైతులతో చర్చిం చి, ఏప్రి ల్ 23న జిల్లా కలెక్టర్ కార్యాల యం వద్ద ధర్నా నిర్వ హించనున్నట్లు ప్రకటిం చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య హాజరవుతారని తెలిపారు. ధర్నాకు ముందు గ్రా మా ల వారీగా సదస్సు లు నిర్వహించి రైతులను చైతన్య పరుస్తామని చెప్పారు. కర్ణాటక ప్రభుత్వం నిధులు కేటాయించి కాలువల ఆధునికీకరణను ఏడాదిలో పూర్తి చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే తరహాలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా అధిక ఆయకట్టు ఉన్న ప్రాంతాల్లో రైతుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు, తిమ్మరాయుడు, బుడేన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ కోనంకి శ్రీధర్

# అశ్రునయనాల నడుమ హనుమంతరాయ చౌదరి అంతిమయాత్ర

## - వందలాదిగా వెంట నడిచిన బంధువులుఅభిమానులు
## - సొంత వ్యవసాయ క్షేత్రంలో దహన సంస్కారాలు

కళ్యాణదుర్గం, మార్చి 22 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి అంతి మయాత్ర ఆదివారం అశ్రునయనాలతో పార్టీ నాయకులు, బంధువులు, స్నేహితు లు, అభిమానులు వెంట నడవగా ఎర్రంపల్లి గ్రామ వీధుల గుండా సాగింది. దారి పొడవునా హనుమంతరాయ చౌదరి భౌతిక కాయం పై పూలవర్షం కురిపిస్తూ నడిచారు. సొంత వ్యవసాయ క్షేత్రంలో పెద్దాయన పెద్ద కుమారుడు మారుతి చౌదరి ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించారు.



హనుమంతురాయ చౌదరికి అంతిమ యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

# ఆర్డీటీ ఉద్యమానికి మద్దతుగా కలసిరండి

## - మాజీ మంత్రి రఘువీరారెడ్డిని కలసిన సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మార్చి 22 ప్రభాతవార్త

పేద ప్రజల అభివృద్ధి సంక్షేమానికి ఎన్నో సేవలు చేసిన ఆర్డీటీ కోసం చేసే పోరాటాలలో భాగస్వాములు కావాలని ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మాజీ మంత్రి, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరా రెడ్డిని ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలిసి ఆర్డీటీకి విదేశీ నిధులు వచ్చే విధంగా పోరాటం చేస్తున్న తమకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుగా నిలబడాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం ఆర్డీటీ ఎఫ్‌సి ఆర్ఏ రెన్యూ వల్ కాకుండా అడ్డుకోవడం అన్యాయమని పార్లమెంటు సభ్యులు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో ఆర్డీటీ సమస్య పార్లమెంటులో చర్చించే విధంగా చొరవచూపాలన్నారు. ఆర్డీటీకి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఆనాడు ఇందిరాగాంధీ చొరవతోనే అనంతపురంకు ఆర్డీటీ వచ్చిందని అఖిలపక్ష కమిటీకి రాఘువీర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు కుంటిమద్ది ఓబులేసు, సుగామంచి శ్రీనివాసులు, కోట్ల గంగాధర్, పాల్తూరు ఆనందరాజు, కేపీ రాజు, రేగుడు కొత్తూరు ఓబులేసు, దావీద్, బేడ బుడగ జంగం అంజి, పూసల హనుమంతు, టీవీ రెడ్డి, మల్లెల జగదీష్, భీమ సేన్ రావు, ఆశ్రయ కృష్ణారెడ్డి, విశ్వనాథ్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి రఘువీరారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సాకే హరి తదితరులు

# దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలి

అనంతపురం కల్చరల్, మార్చి 22 ప్రభాతవార్త

రాష్ట్రంలోని హిందూ దేవాలయాల అన్నింటికీ స్వయం ప్రతిపత్తిని కలగజేసేలా ఒక జీవోను విడుదల చేయాలని విశ్వహిందూ పరిషత్ సభ్యు లు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య అధ్యక్షతన ముఖ్య అతిథులుగా చిన్మయ మిషన్ స్వామి ఆత్మ విధానంద, పరిషత్ కార్యదర్శి విశ్వనాథ రెడ్డి, దక్షిణాది విహెచ్‌పి ప్రాంత కార్యదర్శి కోటేశ్వరరావు, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. హిందూ దేవాలయాలను పరిరక్షణ చేయడం ప్రతి ఒక్క హిందువు బాధ్యత అని, అన్యమతస్తులు దేవాలయంలోనికి వెళ్లి ఆలయ ప్రతిష్ట ను దిగజారుస్తున్నారని అన్నారు. ఆలయ కమిటీ పేర్లతో రాజకీయం చేస్తూ ఆలయాలకు వచ్చే ఆదాయాన్ని ప్రక్కదోవ పట్టిస్తున్నారు. ఆలయ పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా–2025 జనవరి 5న విశ్వహిందూ శంఖారావం పేరుతో ముఖ్యమంత్రిలను ఉపముఖ్య మంత్రులకు వినతిపత్రం అందించడం జరిగిఒది. ఎలాంటి స్పందన లేకపోవడంతో ముసాయిల చట్టంపై అవగాహన కల్పించడం కోసం జిల్లాల వారీగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజ్యాంగంలో కూడా హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి ఉండాలని సూచించాన్నారు. రాజకీయ నాయకులు స్వ లాభం కోసం వాటి ని పక్కనే పెట్టి హిందూ దేవాలయాల ప్రతిష్టను భంగపరుసు_న్నార న్నారు. ఇలాగే జరిగితే విశ్వహిందూ పరిషత్ రాష్ట్రంలోని హిందువుల ఒదరూ ఒకటై ఉద్యమం లాగా చేసే రోజు దగ్గర ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఒత్తిడి తెప్పించి రాష్ట్ర ప్రభు త్వానికి కనువిప్పు అయ్య లా చేస్తామన్నారు. కార్యక్రమంలో సురేంద్రబాబు దేవీ రెడ్డి రాజేష్, హరీష్, రమణ మూర్తి, రమణ బాబు, విజయ్ కుమార్, ఆళ్లగడ్డ రాముతో పాటు జిల్లాలోని అర్చకులు, న్యాయ వాదులు వ్యాపారస్తులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఆధ్యాత్మిక, స్వచ్ఛంద సేవా సమితి, సభ్యులతో పాటు హిందూ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వక్తలు

# చరిత్రలో నిలిచిపోయే గొప్ప నవల స్వామిరాసిన "కడపటియుద్ధం" - కొలకలూరి ఇనాక్

అనంతపురం, మార్చి 22 ప్రభాతవార్త బ్యూరో

కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రసిద్ధ నవలా రచయిత బండి నారాయణ స్వామి రాసిన "కడపటియుద్ధం" నవల సాహిత్య చరిత్రలో నిలిచి పోయే గొప్ప నవల అని మూర్తి దేవి అవార్డు గ్రహీత పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ అన్నారు. స్థానిక ఎన్జీవో హోంలో "స్పందన" అనంత కవుల వేదిక ఆధ్వర్యంలో జరిగిన నవల ఆవిష్కరణ సభలో ఆచార్య ఇనాక్ పాల్గొని ప్రసంగించారు. భారతీయ సాహిత్యంలోని మంచి నవలలన్నిటిని కుప్పపోస్తే అందులో కడపటి యుద్ధం కచ్చితంగా ఉంటుందని సభకు అధ్యక్షత వహించిన తూముచర్ల రాజారామ్ పేర్కొన్నారు. మహాభారతం ఎవరికి ఎన్ని విధాలుగా అనిపిస్తుందో కడపటి యుద్ధం నవల కూడా అనేక విషయాలను విశదపరుస్తుందని ప్రజావాగ్గేయకారులు గోరటి వెంకన్న పుస్తకాన్ని ఆవిష్కరిఒచి ప్రసంగించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న భూమన్ అన్ని వైరు ధ్య వర్గాలను కలిపి ఉంచే ఆది హిందూ నవల కడపటి యుద్ధం అన్నారు. మంచి భాష శిల్పం కలిగిన గొప్ప దేశీయమైన నవల ఇది అని ప్రముఖ సాహితీ విమర్శకులు అంబటి సురేంద్రరాజు అభిప్రాయపడ్డారు. తళ్ళికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం పతనం అవడమే కాకుండా, విశిష్టాద్వై త మూలా లు కూడా కదలిపోయిన విషయాలను రచయిత ప్రతిభావంతంగా చిత్రీకరి ంచారని విశిష్ట చరిత్ర పరిశోధకులు డా.అంకె శ్రీనివాస్ తెలియజేశారు. చరిత్ర వల్ల మాకేమిటి ఉపయోగం అనే యువత ఈ నవలను కచ్చితంగా చదవాలని అజూ పబ్లికేషన్స్ శ్వేత తమ ప్రసంగంలో పేర్కొన్నారు. కొండమల్లు నవలా రచయిత వర్ధిల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ కథకులు దగ్గుపాటి పద్మాకర్ మాట్లాడుతూ వాస్త వికతను వ్యక్తిత్వంతో ముడిపెట్టిన విశిష్ట మైన నవల కడపటి యుద్ధం అని తెలియజేశారు. డా.వెంక టరామిరెడ్డి అధ్యక్షత వహిం చిన మధ్యాహ్న సభలో పాల్గొన్న ప్రముఖ సాహితీ విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య కడపటి యుద్ధం నవల సమకాలీన ప్రాశస్త్య మున్న స్పిరిచ్యుయల్ బహుజన వాదనవల అని తెలి యజేశారు. ఆచార్య నాగోలు కృష్ణారెడ్డి జీవిత వాస్తవికత కలిగిన కల్పిత పాత్రలతో రాసిన ఈ నవలలో అనేక ఆధారాలను ఒకచోట చేర్చి రచయిత బండి నారాయణస్వామి ఒక సమగ్రతను సాధించారు అన్నారు. స్పందన అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖరశాస్త్రి వందన సమర్పణతో ముగిసిన ఈ సభలో చిలుకూరి దీవెన, పేరిందేవి, ఎర్రిస్వామి, తిప్పేస్వామి, కొండారెడ్డి, అశ్వత్థరెడ్డి, ఆచార్య బాలసుబ్రమణ్యం, ఉప్పరపాటి వెంకటేశులు, కైలాస్ నాథ్, అప్పిరెడ్డి హరినాథ రెడ్డి, ఆస్కాని మారుతి సాగర్, జింక వరుణ్, బండి విహారి, రియాజ్, షరీఫ్, తరిమెల అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కడపటి యుద్ధం నవలను ఆవిష్కరిస్తున్న డా. గోరటి వెంకన్న.

# వైద్యంతో వ్యాపారం వద్దు

## - ఉదిరిపికొండ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కోనంకి శ్రీధర్ చౌదరి

అనంతపురం, మార్చి 22 ప్రభాతవార్త బ్యూరో

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది...అందుకే మన పెద్దలు వైద్యో నారాయణో హరి అన్నారు. అంటే వైద్యుడిని శ్రీమన్నారాయణుడితో పోల్చా రు. సాక్షాత్ శ్రీమహావిష్ణువుతో పోల్చబడ్డ వైద్యం వ్యాపారం కాకూడదని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కోనంకి శ్రీధర్ చౌదరి అన్నారు. ఆదివారం ఉదిరిపికొండ గ్రామంలో జరిగిన రైతు టీబి ఉచిత వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తనకు కోట్లాది రూపాయల ఆదాయం, ఆస్తి ఉన్నా తాను పేదలకే ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. తన పేరుకు ముందు పది రూపాయలు డాక్టర్‌గా తనకు మరొక పేరు లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. నలుగురిని నడిపించు నాన్నా అన్న తన తండ్రి మాటలు తనకు వేదంలా గుర్తుకొస్తాయని, తన తండ్రి చూపిన బాటలోనే నడుస్తున్నా న్నారు. వైద్యం అంటే ఓపిక వైద్యం అంటే వ్యాపారం కాదు తనకు ఓపిక ఎంతో ఉందని ఎంతమంది పేదలు తన వద్దకు వచ్చినా ఎంతో ఓర్పుతో వారి సమస్యలను పరిష్కారం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో పది రూపాయలకు వైద్యం అందిస్తూ పదిమంది ఆనం దాన్ని తాను పొందుతున్నానన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్న రే జూనియర్ ప్రసాద్‌ల తోపాటు ప్రతి ఒక్కరూ డాక్టర్ కోనంకి శ్రీధర్ చౌదరి చేస్తున్న వైద్య సేవలను కొనియాడారు. రైతుల ఆరోగ్యాన్ని బాగు చేయాలన్న సంకల్పంతో రైతు టీవీ చేపట్టిన వైద్య శిబిరాలకు తాను ఎంత దూరమైనా వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కూడేరు తెలుగు దేశం మండల నాయకులు జల్లిపల్లి చంద్ర, ముదిరిపి కొండ తెలుగుదేశం నాయకులు మహే ష్, భాష బిజెపి నాయకులు విరుపాక్షి తదితరులు పాల్గొని ప్రసంగించారు.



మాట్లాడుతున్న డాక్టర్ కోనంకి శ్రీధర్

# నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

అనంతపురం కలెక్టరేట్ మార్చి22 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 ,30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా , తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీ డీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని సిఎండి తెలిపారు. జిల్లాసా ్థయి లో తమ విద్యుత్ సమస్యలను సూప రింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకు వచ్చేందుకు వీలుగా వినియోగ దారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజే శారు. తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979,నెల్లూరు: 0861 232 0427, అన్నమయ్య: 9440 817449 ,కడప: 08562242 457, కర్నూలు: 7382614308 ,నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350 ,శ్రీసత్య సాయి జిల్లా 9963707847,ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 22 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబం ధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సై ట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. . అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురా వాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్ అప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటె డ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురా వాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

# తలకూర మటన్ ఉడకలేదని పాత్రతో సహా వచ్చి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

## - వింత ఫిర్యాదుపై అవాక్కైన టౌన్ పోలీసులు

తాడిపత్రిఅర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

తలకూర మటన్ ఉడకలేదని తాడిపత్రి టౌన్ పోలీస్‌స్టేషన్‌కు ఆశ్చర్యకరమైన ఫిర్యాదు రావడంతో టౌన్ సిఐ ఆరోహణరావు అవాక్కయ్యారు. తలకూర మటన్ విక్రయించిన వ్యక్తితో మాట్లాడి తలకూరకు సమానంగా మటన్ ఇప్పించడంతో సమస్య సద్దుమణిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డులో ఉన్న సోడాల హాజీ అనే వ్యక్తి ఉగాది పార్న సందర్భంగా మటన్ విక్రయిస్తున్న వ్యక్తి వద్ద పొట్టేలు తల మాంసం కొనుగోలు చేసి ఇంటికి తీసుకువెళ్లి తలకూర మాంసం తయారు చేయడానికి స్టవ్‌పై పెట్టాడు. దానిని దాదాపు 20 మార్లు ఉడికించినా ఉడకకపోవడంతో తను వండిన వంట పాత్రతో సహా టౌన్ పోలీస్‌స్టేషన్‌కు నేరుగా తీసుకెళ్లి విక్రయదారుడిపై ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. మాంసం విక్రయించిన వ్యక్తితో మాట్లాడి తల కూరకు సమానంగా మాంసం ఇవ్వాలని పోలీసులు సూచించడంతో మటన్ విక్రయిదారుడు సోడాల హాజీకి మాంసం ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది. మటన్ ఉడకలేదని వింతైన ఫిర్యాదు పోలీస్‌స్టేషన్‌కు రావడంతో అందరూ చర్చించుకుంటున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఎలాంటి సమస్యలపై ఫిర్యాదు చేసినా పోలీసులు న్యాయం చేస్తారని టౌన్ సిఐ ఆరోహణరావు పేర్కొన్నారు.



మటన్ గిన్నెతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన హాజీ

# క్రమబద్ధీకరణ లేకుండా బదిలీలు నిర్వహించాలి - ఎపివైఎస్ఆర్‌టిఏ నేతలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 22 ప్రభాతవార్త

స్థానిక ఉపాధ్యాయ భవన్ వద్ద వైఎస్ఆర్టిఏ జిల్లా సబ్ కమిటీ అత్యవసర సమావేశం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పాఠశాలల్లో క్రమబద్ధీకరణ చేయకుండా బదిలీలు మాత్రమే నిర్వహించాలి. ఎందుకంటే క్రమబద్ధీకరణ జరిగి ఒక సంవత్సరం మాత్రమే అయింది మరి ఒక విద్యా సంవత్సరంలో పాఠశాలల రోల్ పెరగడం అనేది అసాధ్యం. చాలా పాఠశాలలు మూతపడే అవకాశం ఉంది. అంతేకాకుండా గత సంవత్సరంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు మరి ఇప్పుడు కూడా క్రమ బద్ధీకరణకు గురైతే ఉపాధ్యాయులకు ఇది ఇబ్బంది కరమైన విషయము. కాబట్టి ఆంధ్రప్రదేశ్ వైఎస్ ఆర్ టీచర్స్ అసోసియేషన్ అనం తపురం జిల్లా శాఖ తరపున కేవలం బదిలీలు మాత్రమే నిర్వహించా లని క్రమబద్ధీకరణ చేయకూడదని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షు లు గోపాల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందరెడ్డి, అసోసి యేట్ ప్రెసిడెంట్ రాధాకృష్ణారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరమణప్ప, రవీంద్రారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రెడ్డి, ఓబిరెడ్డి, సిద్ధప్రసాద్ జిల్లా కార్యదర్శి కృష్ణానాయక్, విశ్వనాథరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎపి వైఎస్ఆర్‌టిఏ నేతలు

# పిఆర్సి కమీషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలి

## - ఏపీటీఎఫ్ నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 22 ప్రభాతవార్త

పిఆర్సి కమీషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని ఏపీటీఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాఠశాలల నిర్వహిఒచిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పాతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు పాల్గొని మాట్లా డుతూ.. ప్రభుత్వము వెంటనే పిఆర్‌సి కమిషన్ చైర్మన్‌ను నియ మించాలని, 30ఐ .ఆర్. ప్రకటిం చాలని, పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలని, ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటిం చాలన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర జీవోల కమిటీ కన్వీనర్ గురురాజా, జిల్లా ఉపాధ్యక్షులు రామ కృష్ణ, శింగనమల సూర్యనారాయణ, రంగనాయకులు, జిల్లా కార్యద ర్శులు బీసీ ఓబన్న, రమేష్ బాబు, స్టేట్ కౌన్సిలర్లు జె.వెంకటేశులు, పుల్లయ్య సీనియర్




మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ నేతలు

# రాష్ట్రస్థాయిలో దేవాదాయ శాఖ పాలక వర్గ కమిటీల్లో బ్రాహ్మణులకు అవకాశం ఇవ్వాలి

## - ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సర్వ సభ్య సమావేశం విజ్ఞప్తి

అనంతపురం, మార్చి 22 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో దేవాదాయ శాఖ కింద ఉన్న ఆలయల కమిటీల్లో తప్పని సరిగా బ్రాహ్మణులకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సర్వ సభ్య సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిం చుకుంది. విజయ వాడలోని సత్యనారాయణ పుర ంలో గాయత్రి భవన్‌లో ఆదివా రం రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశం తీర్మాణాలను రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య గౌరవాధ్యక్షులు రామ కృష్ణ శేషగిరి రావు తెలియజేస్తూ రాష్ట్రంలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం చంద్రబాబునాయుడును కలిసి విన్నవించారని సమావేశం నిర్ణయించిం దన్నారు. ఎండో మెంట్ బోర్డు కమిటీల్లో బ్రాహ్మణులకు తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిలో అవకాశం ఇవ్వాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో బ్రాహ్మణ భవనాలు ప్రభుత్వం నిర్మించాలని, రాష్ట్ర రాజధాని అమరావతిలో దివంగత మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం, దేశ మాజీ ప్రధాని దివంగత పివి.నరసి ంహారావు విగ్రహాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సీఎం చంద్రబాబున ాయుడుని కోరుతూ సమావేశంలో తీర్మాణించినట్లు ఆయన తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో అనంతపురంకి చెందిన ప్రముఖుడు, బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్యులు ఎల్ఎన్.లక్ష్మినారాయణ శాస్త్రికి ఇటీవల ఢిల్లీలో ఓ విశ్వవిద్యా యం డాక్టరేట్ పట్టా ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ముఖ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ భరద్వాజ శర్మ, విజయవాడ దుర్గమ్మ టెంపుల్ ముఖ్యులతోపాటు విజయ్ కుమార్, పెదబట్ల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి అనంతపురం నుంచి కాక్షాయిని, రాజ్యలక్ష్మి, మారుతి, మురళీ తదితరులు పాల్గొన్నారు.



పూజారి లక్ష్మినరసింహశాస్త్రిని ఘనంగా సత్కరిస్తున్న రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ముఖ్య నేతలు